విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 10 - 11 - 2024

# చట్టప్రకారం నడుచుకోకుంటే తీవ్ర పరిణామాలు

- కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించిన అనంత
- ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో పరిస్థితి
- హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్
- ఎన్నికల వాగ్ధానాలను ప్రశ్నిస్తే సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులా?
- మాజీ సీఎం జగన్, కుటుంబ సభ్యులపై జుగుబ్సాకరంగా పోస్టులు
- టీడీపీ అధికారిక ఖాతాల్లో పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోండి
- అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్
- అనంతపురం డీఎస్పీని కలిసి వినతిపత్రం అందజేసిన వైసీపీ నేతలు
- అసభ్యపోస్టింగ్స్ వివరాలను వివరించిన అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం, నవంబర్ 9 (అనంత ప్రభ)

" ఏ ప్రభుత్వం ఉన్నా చట్ట ప్రకారం, రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి. కానీ, నేడు రాష్ట్రంలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే చాలు అక్రమ అరెస్టులు చేస్తున్నారు. వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెట్టి వేధిస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తీవ్ర పరిణామాలు ఉంటాయి" అని అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అధికారిక ఖాతాల ద్వారా, టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు వివిధ సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న పోస్టులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం వైసీపీ నాయకులతో కలిసి అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. టీడీపీ సోషల్ మీడియా అకౌంట్ల నుంచి పోస్ట్ చేసిన వివరాలను డీఎస్పీకి అనంత వివరించారు. ఆ తర్వాత మీడియాతో అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ " దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎంతో మంది ముఖ్యమంత్రులు అయ్యారు. ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు రాజకీయ పరిస్థితులు ఉన్నాయి. లా అండర్ ఆర్డర్ కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. దాన్ని గాలికి వదిలేసి వైసీపీని టార్గెట్ చేస్తున్నారు. ముఖ్యంగా వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టుల మీద అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పరిపాలనలో వైఫల్యం చెందింది. వాటిని కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఇటీవల పిఠాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. హోం మంత్రి పనితీరును ప్రశ్నించారు. పరోక్షంగా సీఎం చంద్రబాబును విమర్శించారు. ఆ తర్వాత నుంచి పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు సోషల్ మీడియా యాక్టివిస్టులను అరెస్ట్ చేయడం ప్రారంభించారు. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో చేతులెత్తేసింది. ఎన్నికలకు ముందు కూటమి నాయకులు మాట్లాడిన వీడియోలను సోషల్ మీడియా యాక్టివిస్టులు పెడుతుంటే జీర్ణించుకోలేక వారి గొంతు నొక్కడానికి ప్రయత్నిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారిక సోషల్ మీడియా అకౌంట్లలో అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారు. వైఎస్ జగన్, ఆయన సతీమణి, తల్లి విజయమ్మ మీద, మాజీ మంత్రులు, మహిళా నేతల మీద జుగుబ్సాకరంగా చిత్రీకరించి పోస్టులు చేస్తున్నారు. వాళ్లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? అసభ్య పోస్టులు పెడుతున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోర-ుతున్నాం. రాష్ట్రంలో ఐదు నెలల వ్యవధిలో మహిళలు, చిన్నారులపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయడం చేతకాక వైసీపీని టార్గెట్ చేస్తున్నారు. ప్రభుత్వ దాష్టికంపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడటం కోసం ఎంత వరకైనా వెళ్తాం" అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు మాజీ సీఎం జగన్, ఆయన కుటుంబ సభ్యుల మీద అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛను హరించేలా చంద్రబాబు పాలన కొనసాగుతోందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని అన్నారు. లా అండర్ ఆర్డర్ గాడితప్పిందని ఉ ప ముఖ్యమంత్రి చెప్పారంటే రాష్ట్రంలో ఎలా పాలన సాగుతోందో అర్ధమవుతోందని తెలిపారు. అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన ఐదు నెలల నుంచి కక్షసాధింపు చర్యలు కొనసాగిస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సోషల్ మీడియా ద్వారా కోరితే స్వేఛ్ఛను హరిస్తున్నారని తెలిపారు. ఏ కేసులో అయినా అరెస్ట్ చేసిన వాళ్లను 24 గంటల్లో కోర్టులో హాజరుపర్చాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ, అనంతపురం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్లు ఫయాజ్, నార్పల సత్యనారాయణరెడ్డి, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ వెన్నం శివారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, కార్పొరేటర్లు ఇసాక్, రహంతుల్లా, వైసీపీ నాయకులు రాధాకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఎం ప్రజాపోరు




కూడేరు, నవంబర్ 9 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని సిపిఎం జిల్లా పార్టీ కమిటీ సభ్యులు ఎం కృష్ణమూర్తి శనివారం రోజున సిపిఎం కార్యాలయం నందు విలేకరులతో ప్రెస్ మీట్ నిర్వహించారు. సిపిఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ

విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలు ప్రభుత్వం భరించాలి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు నియంత్రణపై ఎలాంటి చర్య లేకపోవడం వల్ల ప్రజలపై అధిక భారం పడి ప్రజల అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ధరలు హద్దు అదుపు లేకుండా పెరిగిపోవడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు జీవితాలు దుబ్బారంగా మారాయిని అలాగే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోమంటు నే ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో 60 కోట్ల రూపాయలు భారాన్ని ప్రజలపై మోపడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని గత ప్రభుత్వం వేసిన ట్రూ ఆఫ్ చార్జీలను చంద్రబాబు వ్యతిరేకిస్తానని చెప్పి యధావిధిగా అదేవిధంగా కొనసాగించడం చాలా దుర్మార్గమని సిపిఎం కృష్ణమూర్తి అన్నారు.

ఉచిత ఇసుక పాలసీ అమలు చేయండి

కూటమి తర్వాత అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తానని చంద్రబాబు పదేపదే చెప్పారని కానీ నేడు ఇసుక ధరలో ఏ మాత్రం మార్పు లేకుండా నేటికీ ఇసుక కొరత వలన నిర్మాణాలు ఆగిపోయాయని అదే క్రమంలో అక్రమ ఇసుక అక్రమ రవాణా అడ్డుకోలేకపోవడం అదే అదునుగా అక్రమ ఇసుక రవాణా తో ఇసుక మాఫియా రెచ్చిపోవడం చాలా దుర్మార్గమని ఉచిత ఇసుక పాలసీపై పూర్తి విధివిధానాల అమలయ్యేలోగా ఇసుక ర్యాంపుల సైతం ఖాళీ అయిపోతాయని వెంటనే ఉచిత ఇసుక పాలసీ పై చర్యలు తీసుకుని ఇసుక ప్రజలకు అందుబాటులో విధంగా పాలసీ తీసుకురావాలని సిపిఎం డిమాండ్ చేసింది.

మద్యం పాలసీలో-బెల్ట్ షాపులు నియంత్రించండి

మద్యం షాపులు విచ్చలవిడితనం సమయపాలన పెంచడం బెల్ట్ షాపులకు తెరలేపడం మద్యాన్ని నియంత్రించాల్సింది పోయి మద్యం ఏరులై పాలించాలనుకోవడం ప్రజలను బానిసలుగా చేసి ఆదాయాన్ని, ఆరోగ్యన్ని కొల్లగొట్టడం అవుతుందని గత ప్రభుత్వ హయాంలో మద్యం నియంత్రి-స్తానని చెప్పి ధరలు విపరీతంగా పెరగడంతో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని కూటమి ప్రభావం అధికారంలోకి వస్తే మద్యం ధరలు తగ్గిసా-మని చెప్పి నేడు మధ్యాహ్నం విచ్చలవిడిగా వీధి వీధినా అమ్మించి ఏర్పాటు చేశారని బెల్ట్ షాపులు నియంత్రన పై చర్యలు ఎక్కడని బెల్ట్ షాపుల నియంత్రణ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది.

మహిళలపై జరుగుతున్న దాడుల పై చర్యలు తీసుకోండి

రాష్ట్రంలోని జిల్లాలోని మహిళల పట్ల ఏదో ఒక మూలన నిత్యం మహిళల అత్యాచార ఘటన జరుగుతూనే ఉన్నాయని కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పిల్లలపై అత్యాచారాలు మహిళలకు నిత్యం దాడులు జరుగుతూనే ఉన్నాయని మద్యం మత్తులో 6లో

## ఏవిఆర్ సెలవురోజున తరగతుల నిర్వహణ



ఉరవకొండ, నవంబర్ 9 (అనంత ప్రభ)

సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తున్న ఏవిఆర్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉత్త-ర్వులను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా తరగతులు నిర్వహిస్తున్న యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదో అర్థం కాలేదన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులను బయటికి పంపి పాఠశాల తలుపులు వేశారు. విద్యార్థులు మరమనుషులు కాదన్నారు. ఇష్టపడి చదవాలి కానీ కష్టపెట్టి చదివించడం ఏమిటన్నారు. సిలబస్ పూర్తి చేయాలన్న ఉద్దేశంతో ఆదరాబాద రాగా బోధించడం గుణాత్మక విద్య కాదని విద్యార్థి సంఘం నేతలు విమర్శించారు. ప్రభుత్వం సెలవు దినాల్ని ఎందుకు ప్రకటించిందో యా-జమాన్యం విద్యాధికారులు సమాధానం చెప్పాలన్నారు. మండల, జిల్లా విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలకు తాబేదారులుగా వ్యవహరిస్తూ కొమ్ము కాయటం సమంజసం కాదని తూర్పారబట్టారు. ప్రభుత్వ ఉత్త-ర్వులను విద్యా చట్టాలను ప్రైవేట్ విద్యాసంస్థలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. పాఠశాల యజమాన్యం తగు మూల్యం చెల్లించుకోవాల్సి ఉ ంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి హిరణ్య, మండల ఉ పాధ్యక్షుడు ఎస్ఎఫ్ఐ నాయకులు వినయ్,సాయికుమార్, శివ,ఆది తదితరులు పాలొగొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా డాబాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



యాడికి, నవంబర్ 9 (అనంత ప్రభ)

నిబంధనలకు విరుద్ధంగా డాబాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యాడికి సీఐ ఎం ఈరన్న తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం యాడికి మండల కేంద్రంలోని డాబా మరియు రెస్టారెంట్ ఓనర్లతో సీఐ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వారితో మాట్లాడుతూ డాబాలలో మద్యం తాగే వారిని అనుమతించకూడదని మరియు మద్యం సప్లై చేయకూడదని అలాగే ప్రతి డాబాలో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, డాబాలలో మద్యం సేవించరాదు అని బ్యానర్ లను ఏర్పాటు చేయాలని, డాబాలనందు ఏమైనా గొడవలు జరిగితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని, ప్రతి డాబాను రాత్రి 10 గంటల లోపు క్లోజ్ చేయాలని, మొదలైన నిబంధనలను పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

## ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీం భాష



ఆత్మకూరు, నవంబర్ 9 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని శనివారం రోజున డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు శ్రీ సలీం భాషా ఉపాది హామీ పనులను బి. యలేరు, సనప , మదిగుబ్బ గ్రామాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉ పాధి హామీ పథకం ద్వారా జరుగుతున్నటు వంటి పనుల ప్రగతిని పర్యవేక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ నందు ప్రారంభించిన పనులను తనిఖీ చేసారు. బి యాలే రు నందు జరుగుచున్న సిమెంట్ రోడ్డు పనిని పరీక్షించారు సంతృప్తి వ్యక్తం చేశారు, సనప నందు జరుగుతున్న సిసి డ్రైన్ ల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మదిగుబ్బ నందు పాఠశాలలో ఏర్పాటుచేసిన రూఫ్ లెవెల్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పరిశీలించి బాగున్నదని ఇదే పద్ధతిలో నిర్మిస్తే భూగర్భ నీటి పరిమాణం పెరుగుతుందని తెలిపారు. సనప నందు నిర్మాణంలో ఉన్న క్యాటిల్ షెడ్డు పరిశీలించారు. పశువులు కలిగిన షెడ్ నిర్మించుకున్న రైతులందరూ కూడా గడ్డి పెంపకమునకు ప్రభుత్వం ఇచ్చే పథకాన్ని ఉ పయోగించుకోవాలని అర్థ ఎకరా వరకు ఒక్కొక్క రైతుకు గడ్డిని పెంచుకునే అవకాశం ఉన్నదని రెండు సంవత్సరాల వరకు వాటిని సంరక్షించే అవకాశం ఉన్నదని తెలిపారు. బి యాలేరు చెరువు వద్ద జరుగుతున్న పని వద్ద హాజరును తనిఖీ చేశారు. మండలం నందు రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు సిమెంటు కాలువల పనులు జరుగుతున్నాయని, ఇతర పనులు కూడా రెండు కోట్ల 50 లక్ష రూపా-యలు జరుగుతున్నాయని వీటిని డిసెంబర్లో గా తప్పక పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఎంపీడీవో జీ లక్ష్మి నరసింహ మాట్లాడుతూ గౌరవ శాసనసభ్యులు శ్రీమతి పరిటాల సునీత గారు కూడా వీటిని పూర్తి చేసి సంక్రాంతి లోగా ప్రారంభోత్సవాలు చేయాలని నిర్దేశించారనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ లక్ష్మినరసింహ, పి ఆర్ ఇంజనీరు పార్థసారథి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఎన్ఆర్జిఎస్ ఏపీవో శ్రీమతి సుజాత, ఈసీ భాస్కర్ టిఏ గురు లక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్లు రామాంజనేయులు శివ ,రాజేంద్ర, ఇతర అధికారులు సతీష్, గురు తదితరులు పాల్గొన్నారు.

## బసాపురం ఆంజనేయస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు దుర్గా చైతన్య



కూడేరు , నవంబర్ 9 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రానికి సమీపంలోనే బసాపురం శ్రీ ఆంజనేయ స్వామి వారికి కార్తీక మాసం శనివారం సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి కూడేరు గ్రామస్తులైన వెంకటలక్ష్మి, ఈడిగ కృష్ణమూర్తి, కుమారుడు వీరాంజనేయులు, కాంతమ్మ కుమారుడు దేవేంద్ర గౌడ్ కాయకూరల మార్కెట్ వారి సేవార్థం స్వామివారికి ఆలయ అర్చకులు దుర్గా చైతన్య ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, పంచామృతాభిషేకం, అలంకరణ, ఆకు పూజ, అర్చన, సింధూర కుంకుమార్చన మహా నైవేద్యం మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

AP 4PG 10 11 2024 SUNDAY qxp_Layout 1 09-11-2024 09:48 PM Page 2



## పంట తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారి



యాడికి, నవంబర్ 9 (అనంత ప్రభ)

యాడికి మండలం నిట్టూరు కొత్తపల్లి గ్రామంలోని పప్పుశనగ పొలాలను యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా శనివారం సందర్శించారు. పప్పు శనగ పంటకు ఎండుతెగులు సోకి పంట ఎండిపోతోందని, ఈ ఎండు తెగులు వ్యాప్తి చెందకుండా ప్రొపికొనసోల్ లేదా టూబికొనజోల్ రెండు మిల్లి పర్ లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవడం వల్ల వ్యాధి యొక్క వ్యాప్తిని అరికట్టడానికి వీలవుతుందని గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి రమేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, నవంబర్ 9 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని కమలపాడు రోడ్డు నందు ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తుల ప్రసాదు తెలిపారు. యాడికి మండల కేంద్రానికి చెందిన లక్ష్మీదేవి మనవరాలు రమేష్ కల్పన దంపతుల కుమార్తె అయిన రాజేశ్వరి పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు రమేష్ కుటుంబ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాదు మరియు ఆశ్రమంలోని వృద్ధులు పుట్టినరోజు జరుపుకుంటున్న రాజేశ్వరిని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదిస్తూ వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రమేష్ రెండవ కుమార్తె భవ్య మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు

## ఆహుడా చైర్మన్ గా నియమితులైన టిసి వరుణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు జనసేన తోట ఓబులేసు



శింగనమల, నవంబర్ 9 (అనంత ప్రభ)

అనంతపురం మరియు హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు మరియు అనంతపురం అర్బన్ ఇంచార్జి శ్రీ టిసి వరుణ్ నియమించిన రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు,జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలియజేసిన జనసేన పార్టీ సింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు జనసేన యువ నాయకులు తోటరామమోహన్

## నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ బియ్యం సరుకులు



శింగనమల, నవంబర్ 9 (అనంత ప్రభ)

శింగనమల నియోజకవర్గం శాసనసభ్యురాలు గౌరవ ఎమ్మెల్యే.శ్రీ బండారు శ్రావణి శ్రీ సింగనమల గ్రామ పర్యటనలో రేషన్ డీలర్లు సింగనమల.గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మసూద్ వల్లి.మానవత్వంతో నడవలేని వృద్ధులకు ప్రభుత్వం అందించే నిత్యవసర సంకులు ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని సూచించడంతో ఎమ్మెల్యే సూచనలను పాటిస్తూ డీలర్లు శింగనమల మండల కేంద్రంలో నడవలేని స్థితిలో మంచం మీదే ఉన్న వృద్ధురాలు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ బియ్యం సరుకులు అందిస్తున్న రేషన్ డీలర్ సింగనమల.ప్రధాన కార్యదర్శి.మసూద్ వలి తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ శంకర్ నారాయణ,కార్యకర్తలు పాల్గొన్నారు

## హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్గా శ్రీ టి సి వరుణ్



శింగనమల, నవంబర్ 9 (అనంత ప్రభ)

అనంతపురం మరియు హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్గా శ్రీ టి సి వరుణ్ నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల బిపవన్ కళ్యాణ్ జనసేన పార్టీ అనంతపురం జిల్లా కార్యదర్శి బొమ్మన పురుషోత్తమ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.


# మద్దిలేటి మృతదేహానికి నివాళులర్పించిన విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న



కూడేరు, నవంబర్ 9 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కేంద్రం నుండి తన స్వగ్రామానికి మూడు చక్రాల మోటార్ వెహికల్లోవెళుతుండగ కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి కోమలోకి వెళ్లడం జరిగిందని మృత్యువుతో వారం రోజుల నుండి కొట్టు మిట్టాడుతూ నిన్నటి రోజున తుది శ్వాస విడిచాడని ఈ విషయాన్ని తెలుసుకున్న విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సామ్రాట్ మధు లతో పాటు విహెచ్పిఎస్ నగర కమిటీ అధ్యక్షులు నాగరాజు విహెచ్పిఎస్ కల మండలి అధ్యక్షులు పుల్లన్న, వీహెచ్పీఎస్ నాయకులు చిలమత్తూరు లక్ష్మీమూర్తి, విద్యార్థి సంఘం నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, గార్లదిన్నె మండల అధ్యక్షులు నాగభూషణం, విహెచ్పిఎస్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, ఇస్మాయిల్ సూర్యనారాయణ, చెన్న రాయుడు, ఎంఎస్పి నిషార్హమద్ కళామండలి అధ్యక్షురాలు కృష్ణవేణి, తదితర వికలాంగుల సంఘం నాయకులు కార్యకర్తలు ఈరోజు అనంతపురం జనరల్ హాస్పిటల్ ఆసుపత్రికి చేరుకొని మద్దిలేటి మృతదేహానికి ఘన నివాళులర్పించారు.


## ఆంధ్రప్రదేశ్ అవార్డి టీచర్స్ అన్నా క్యాంటీన్ నిర్వహణ కోసం లక్ష రూపాయలు వితరణ



కూడేరు , నవంబర్ 9 (అనంత ప్రభ)

ఆల్ ఇండియా అవార్డిటీచర్స్ అసోసియేషన్ ఫౌండర్ మరియు అధ్యక్షులు బెక్కంటి శ్రీనివాసరావు సూచనలు ప్రకారం రాష్ట్రప్రగతికి సామాజిక సేవ లోను ఉత్తమ ఉపాధ్యాయులు ముందుగా నిలవాలనే ఆశయంతో రాష్ట్రంలోని అన్నా క్యాంటీన్ నిర్వహణ కోసం ఆంధ్ర ప్రదేశ్ అవార్డు టీచర్స్ అసోసియేషన్ (ఆటా -ఆం ప్ర.)రాష్ట్ర కార్యవర్గం అసోసియేషన్ కార్యవర్గం తరుపున లక్ష రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ గారు, ఆంధ్రప్రదేశ్ అవార్డి టీచర్స్ అసోసియేషన్ (వర్కింగ్) అధ్యక్షులుడాక్టర్ కొఠారి వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి కావూరి గురుమూర్తి, ఎం నారాయణస్వామి బి. ఎం.గోపాల్ రెడ్డి మరియు ఆట ఇండియా నాయకులు జాతియ నాయకులు కైకేపల్లి దాసుగారు పాల్గొన్నారు.ఈ సందర్బంగా పలు రాష్ట్రములలో అమలు జరుగు తున్ననూ గత ప్రభుత్వం వారు నిలుపుదల చేసిన జీవో నెంబర్ 101-అమలు మరియు అవార్డి టీచర్లకు ఒక అదనపు ఇంక్రిమెంట్, బదిలీల లో ప్రాధాన్యత పాయింట్లు లను గురించి ముఖ్యమంత్రి కి విన్నవించి వినతి పత్రం అందించారు .ముఖ్యమంత్రి సాదరంగా సమస్యలను విని సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ సందర్బంగా ముఖ్య మంత్రి గారికి సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలియజేసారు.

ఆంధ్రప్రదేశ్ అవార్డి టీచర్స్ అన్నా క్యాంటీన్ నిర్వహణ కోసం లక్ష రూపాయలు వితరణ



కూడేరు , నవంబర్ 9 (అనంత ప్రభ)

ఆల్ ఇండియా అవార్డిటీచర్స్ అసోసియేషన్ ఫౌండర్ మరియు అధ్యక్షులు బెక్కంటి శ్రీనివాసరావు సూచనలు ప్రకారం రాష్ట్రప్రగతికి సామాజిక సేవ లోను ఉత్తమ ఉపాధ్యాయులు ముందుగా నిలవాలనే ఆశయంతో రాష్ట్రంలోని అన్నా క్యాంటీన్ నిర్వహణ కోసం ఆంధ్ర ప్రదేశ్ అవార్డు టీచర్స్ అసోసియేషన్ (ఆటా -ఆం ప్ర.)రాష్ట్ర కార్యవర్గం అసోసియేషన్ కార్యవర్గం తరుపున లక్ష రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ గారు, ఆంధ్రప్రదేశ్ అవార్డి టీచర్స్ అసోసియేషన్ (వర్కింగ్) అధ్యక్షులుడాక్టర్ కొఠారి వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి కావూరి గురుమూర్తి, ఎం నారాయణస్వామి బి. ఎం.గోపాల్ రెడ్డి మరియు ఆట ఇండియా నాయకులు జాతియ నాయకులు కైకేపల్లి దాసుగారు పాల్గొన్నారు.ఈ సందర్బంగా పలు రాష్ట్రములలో అమలు జరుగు తున్ననూ గత ప్రభుత్వం వారు నిలుపుదల చేసిన జీవో నెంబర్ 101-అమలు మరియు అవార్డి టీచర్లకు ఒక అదనపు ఇంక్రిమెంట్, బదిలీల లో ప్రాధాన్యత పాయింట్లు లను గురించి ముఖ్యమంత్రి కి విన్నవించి వినతి పత్రం అందించారు .ముఖ్యమంత్రి సాదరంగా సమస్యలను విని సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ సందర్బంగా ముఖ్య మంత్రి గారికి సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## నిబంధనలకు 'నారాయణో 'హరీ

### -రెండవ శనివారం కూడా తరగతులు నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థలు



ఉరవకొండ, నవంబర్ 9 (అనంత ప్రభ)

సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న నారాయణ విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ యఫ్ ఐ .డిమాండ్ చేసింది

సెలవు దినాల్లో, నారాయణ విద్యా సంస్థలు నడపటం పై ఎస్ యఫ్ పై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండో శనివారం రోజు కూడా విద్యార్థులకు సెలవు ఇవ్వకుండా గేమ్స్ పేరుతో క్లాస్ నిర్వహిస్తున్నా నారాయణ విద్యా సంస్థలకు వెళ్లి తరగతులు బహిష్కరించిన ఎస్ఎఫ్ఐ నాయకులుతరగతులు బహిస్కరించారు. నారాయణ సంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా తుంగలో తొక్కుతూ కనీసం రెండవ శనివారం కూడా విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా విద్యార్థులు మానిసంగా ఒత్తిడి చేసి గురు చేస్తున్న నారాయణ విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు సోము, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా సమస్యలపై సిపిఎం ప్రజాపోరు

ఐదవ పేజి తరువాయి

మహిళల పట్ల అత్యాచారాలు చేసిన నిందితులపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా వైపల్యం చెందినట్లు కనిపిస్తోందని సిపిఎం కృష్ణమూర్తి అన్నారు.

అరకోర సహాయంతో నిరాశ్రయులైన వరద బాధితులు

రాష్ట్రంలో పలు జిల్లాలలో అకాల వర్షాలతో ఆకస్మికంగా వచ్చిన వరదల వల్ల లక్షాధి కుటుంబాలు నిరాశ్రయులైయ్యారని రాష్ట్రంలో వరద సాయం అందించడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని అందింది అరకొర సహాయం మాత్రమేనని పునరావాస నష్ట పరిహారంలో కూడా అనేక ఆపుతాకులు జరిగాయని వరద బాధితులపై ఎటువంటి పక్షపాతం లేకుండా సహాయాన్ని అందించే విధంగా కేంద్ర పై ఒత్తిడి తెచ్చి నిధులను రాబట్టాలని అదేవిధంగా వరద బాధితులను ఆదుకోవాలని సిపిఎం హెచ్చరించింది.

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్న యువతకు నిరాశ మిగిలిందిని .16 వేల డీఎస్సీ పోస్టులు వెంటనే భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని గిరిజన నిరుద్యోగులకు ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని జీవో నెంబర్ 3 అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం జనవరిలో కొత్త జాబ్ కాలెండర్ ప్రకటించాలని వివిధ శాఖల్లో ఉన్నటువంటి పోస్టులని భర్తీ చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది.

నిత్యవసర ధరలు తగ్గించాలి

గత కొద్ది రోజులుగా కూరగాయలు నిత్యవసర వస్తువులు, వంటనూనెలు, బియ్యం, ధరలు ఆకాశన్ని అంటుతున్నాయని అలాగే పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయని పండగ సందర్భంగా రోజువారి సరుకులు కొనాలంటే ఇటీవల పెరిగిన ధరలతో నిత్యవసర సరకు సైతం కొనలేకపోతున్నట్లు ధరలను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందని వాణిజ్య,వ్యాపారం మోజులో పడి విపరీతంగా ధరలు పెంచడం తో ప్రజలు నిత్యవసర సరుకులను కొనలేక నాన్న అవస్థలు పడుతున్నట్లు యావన్మంది ప్రజలు మాటనే సిపిఎం పార్టీ గా డిమాండ్ చేస్తున్నామని పెంచిన ధరలను వెంటనే తగ్గించి ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేసింది.

## ప్రజా సేవకుడు కమ్మూరు నాగరాజు



కూడేరు, నవంబర్ 9 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రానికి చెందిన కమ్మూరు నాగరాజు చిన్నప్పటినుంచి రాజకీయాలపై ఆసక్తితో ప్రజలతో మమేకమై ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా చిన్ననాటి నుండి రాజకీయాలపై ఆసక్తితో మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఉరవకొండ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. కమ్మూరు నాగరాజు ఆయన పేరు వింటేనే తెలియని వారంటూ ఎవరు ఉండరు అందరికీ ఆప్తమిత్రుడుగా అందరి మన్ననలు పొందిన నాయకుడుగా ప్రజలలో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం తెదేపా పార్టీ కి ఆకర్షితుడై సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు చేదోడు వాదోడుగా ఉంటూ తెలుగుదేశం పార్టీలో జిల్లాస్థాయిలో గుర్తింపు పొందిన నాయకుడిగా ఎదిగారు. అలాగే ప్రజల విషయానికి వస్తె జిల్లా స్థాయిలో ఎక్కడ ఏ మూలనైనా సరే ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి జిల్లాస్థాయిలో తనదైన ముద్ర వేసుకున్నారు.


## రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ కు శుభాకాంక్షలు తెలియజేసిన ఆనంద్



ఆత్మకూరు, నవంబర్ 9 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమింపబడిన తిరుపతి వాస్తవ్యులు శ్రీ రుద్రకోటి "సదాశివ" కు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆనంద్ హృదయపూర్వక ధన్యవాదలు తెలియజేశారు.

## కార్తీక్ మాసం సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి కి ప్రత్యేక పూజలు



కూడేరు , నవంబర్ 9 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామంలో కార్తీక్ మాసం శనివారం సందర్భంగా శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో పెద్ద ఎత్తున అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సీతారాములను వివిధ పూజ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అభిషేకల యందు స్థానిక భక్తులు, భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున పాల్గొని సీతారాములను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## క్యాన్సర్ పై వైద్య సిబ్బందితో శిక్షణ కార్యక్రమం



కూడేరు, నవంబర్ 9 (అనంత ప్రభ)

కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్, శ్రీ. యం.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం రోజున వైద్య సిబ్బందితో ఓరల్ క్యాన్సర్, బ్రేస్ట్,క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ పై సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్స్ ఏ. రవీంద్ర, యం. యశోద, శిరీన్, జయమ్మ, కరిష్మా, రేష్మ, చంద్రకళ, శ్రీవిద్య రాణి ఎస్టేర్,సి.హెచ్.ఓస్ /ఏ.యన్.యంస్. మరియు ఆశలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నవంబర్ 14 నుండి గ్రామాలలో క్యాన్సర్స్ పై సర్వే జరుతుందని పీహెచ్సీ డాక్టర్ లక్ష్మీనారాయణ తెలియజేశారు.

## నాలుగు నెలలకే ప్రజలపై విద్యుత్ భారం.

### - ట్రూ అప్ చార్జీలకు వ్యతిరేకంగా నిరసన



ఉరవకొండ, నవంబర్ 9 (అనంత ప్రభ)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే ట్రూ అప్ చార్జీల పేరిట ప్రజలకు విద్యుత్ భారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ ధ్వజమెత్తింది. రాష్ట్ర అధిష్టానం పిలుపుమేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యుత్ కార్యాలయం ఎదుటపెద్ద ఎత్తున ఆందోళన చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల పేరుతోఉచిత పథకాలు ప్రకటించి,వాటిలో భాగంగా ఫ్రీ గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేసినవెంటనే విద్యుత్ చార్జీల రూపంలోవసూలు చేయటం మిక్కిలి సిగ్గుచేటు అన్నారు. పెంచిన విద్యుత్ చార్జీల నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలనిడిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ సిపిఎం వారిని కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సోనియా సేన అబ్బాస్,చంద్ర,హరి ప్రసాద్ ముక్కన్న,చంద్రశేఖర్,కేశవ నాయక్, ఎర్రి స్వామి, రమేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ పై ఒక్కరోజు




ఉరవకొండ, నవంబర్ 9 (అనంత ప్రభ)

వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శనివారం జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు క్యాన్సర్ స్క్రీనింగ్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్య అధికారులు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు మరియు ఆశా కార్యకర్తలు సంయుక్తంగా గడపగడపకు వెళ్లి కుటుంబ సభ్యులకు, ప్రజలకు క్యాన్సర్ వ్యాధిఎలా వస్తుంది,వాటి లక్షణాలు పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఏఎన్ఎం లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు పై ఆధారపడి ఉందన్నారు. క్యాన్సర్ వ్యాధి ని నిర్మూలించడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. వైద్య అధికారులు మరియు స్వచ్ఛంద కార్యకర్తలు, యువత చేయి చేయి కలిపి క్యాన్సర్ వ్యాధి ని తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# డయాబెటిస్ ఉందా? అయితే పచ్చి మామిడిని తినడం ప్రారంభించండి



వేసవి వచ్చిందంటే మార్కెట్లో మామిడికాయలు, మామిడి పండ్లు సందడి చేస్తాయి. భారతదేశంలో ప్రజలు అత్యంతగా ఇష్టపడే పండ్లలో మామిడి పండ్లు కూడా ఒకటి. దీనిలో విటమిన్లు, మినరల్స్ డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఆరోగ్యానికి చాలా మంచిది. మండుతున్న వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ఈ పోషకాలన్నీ అవసరం. ఎక్కువ మంది మామిడి పండ్లను తినడానికి ఆసక్తి చూపిస్తారు కానీ, పచ్చి మామిడికాయను తినడానికి ఇష్టపడరు. కానీ పచ్చిమామిడిని తినడం కూడా చాలా అవసరం. ఇది శరీరానికి శీతలీకరణాన్ని అందిస్తుంది. వేడి నుంచి తట్టుకునే శక్తిని ఇస్తుంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో ముందుంటుంది. వేసవిలో వచ్చే వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడడానికి శరీరానికి శక్తిని ఇస్తుంది. పచ్చి మామిడికాయలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు పెరుగుతామనే భయం అవసరం లేదు.

దయాబెటిస్ ఉంటే...
మధుమేహంతో బాధపడే రోగులు సీజనల్‌గా దొరికే పచ్చి మామిడికాయల్ని తినడం చాలా అవసరం. దీన్ని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తద్వారా దయాబెటిస్ రోగం అదుపులో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలోనూ, తగ్గించడంలోనూ పచ్చి మామిడికాయ చాలా సహకరిస్తాయి. కాబట్టి వేసవిలో ప్రతిరోజూ పచ్చిమామిడి ముక్కలను తినడం అవసరం.

పచ్చిమామిడి కాయలు తినడం వల్ల మనకు కావాల్సిన రోజువారి విటమిన్ %హా%లో 10 శాతం ఇది అందిస్తుంది. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు ఇది చాలా అవసరం. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. మామిడిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇది రక్తప్రసరణ సవ్యంగా జరగడానికి అవసరం. రక్తప్రసరణ సవ్యంగా జరగడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది. ఈ పోషకాలు రక్తనాళాలు విశ్రాంతి తీసుకోవడానికి కూడా సహాయపడతాయి. అధిక రక్తపోటు రాకుండా అడ్డుకుంటాయి. తక్కువ రక్తపోటు ఉండటం వల్ల గుండెకు మంచిది. ఈ పచ్చి మామిడికాయలో మాంగిఫెరిన్ అని యాక్సిడెంట్ ఉంటుంది. ఇది గుండెకు ఎంతో మేలు చేస్తుంది.

పచ్చి మామిడికాయలో ఒత్తిడిని తగ్గించే పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. పచ్చి మామిడికాయ తినడం వల్ల లుకేమియా, పెద్ద పేగు, ఊపిరితిత్తులు, ప్రోస్టేట్, రొమ్ము వంటి క్యాన్సర్లు రాకుండా ఇది అడ్డుకుంటుంది. పచ్చి మామిడి కాయని ఈ రోజు నుంచే తినడం అలవాటు చేసుకోండి.

# వేసవిలో ఎటువంటి రోగాన్నైనా తగ్గించే అద్భుతమైన హోమ్ రెమిడీస్‌చూడండి

వేసవిలో శరీరం అనేక సవాళ్ళని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత, డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి అనేక రకాల సమస్యలకు దారితీస్తుంది. వడదెబ్బ, వేడి దద్దుర్లు సాధారణ సమస్యలు. వీటికి తోడు శ్వాసకోశ సమస్యలు తీవ్రమవుతాయి. వేసవి కారణంగా చెమట రూపంలో సోడియం, పొటాషియం వంటి అవసరమైన పోషకాలు క్షీణించిపోతాయి. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి హైడ్రేట్ గా ఉండటం, కాటన్ వస్త్రాలు ధరించడం, పీక్ అవర్స్ లో ఎండకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఎక్కువ మంది ఈ టైమ్ లో జీర్ణక్రియ, చర్మం సమస్యలు, కాలానుగుణ ఫ్లూ, ఇన్ఫెక్షన్స్ బారిన పడుతూ ఉంటారు. వాటిని ఎదుర్కోవాలంటే సమతుల్య ఆహారం తీసుకోవాలి. అటువంటి సమస్యలను పరిష్కరించగలిగే వంటింటి చిట్కాలు మీ కోసం..

అసిడిటీ కోసం లవంగం

అసిడిటీ సమస్య ఉన్నప్పుడల్లా ఒక లవంగం ముక్కని తీసుకుని చప్పరించండి. లవంగంలో ఉండే సహజ నూనె వల్ల అసిడిటీ సమస్యని తగ్గించడంలో సహాయపడుతుంది.

దగ్గ తగ్గించేందుకు ఖర్జూరాలు

పొడి దగ్గుతో బాధపడుతుంటే మీరు రెమిడీని ప్రయత్నించవచ్చు. 6 ఖర్జూరాలు తీసుకుని అర లీటరు పాలలో 25 నిమిషాల పాటు తక్కువ మంట మీద మరిగించాలి. పాలు బాగా మరిగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకుని చల్లారనివ్వాలి. ఈ మిశ్రమాన్ని రోజుకి కనీసం మూడు సార్లు తీసుకుంటే మంచిది.

మైగ్రేన్ కోసం యాపిల్

రోజుకొక యాపిల్ తింటే డాక్టర్ కి దూరంగా ఉండవచ్చని అందరూ చెప్తుంటారు. మైగ్రేన్ నొప్పిని తగ్గించడంలో యాపిల్ సహాయపడుతుంది. అయితే దీన్ని ఖాళీ కడుపుతో మాత్రమే తినాలి.

మొటిమలు తగ్గించే దోసకాయ

దోసకాయలో నీరు సమృద్ధిగా ఉంటుంది. ఖనిజాలు, విటమిన్లతో లోడ్ చేయబడి ఉంటాయి. ఇది చర్మానికి మేలు చేస్తుంది. తురిమిన దోసకాయని మెడ, మొహం, కళ్ళపై అప్లై చేసుకోవచ్చు. ఇది మొటిమలు, బ్లాక్ హెడ్స్ ని తొలగించడంలో సహాయపడుతుంది.

దగ్గుకి తులసి
అధిక వేడి కారణంగా చాలా మందికి వేసవిలో వేడి జలుబు చేస్తుంది. దీన్ని తగ్గించుకునేందుకు తులసి చక్కని హోమ్ రెమిడీ. వెల్లుల్లి రసం, తేనె సమాన పరిమాణంలో తీసుకుని అందులో తులసి రసాన్ని కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజుకి మూడు సార్లు తీసుకుంటే దగ్గుని తగ్గిస్తుంది.

అల్సర్ కి తులసి ఆకులు
తులసిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఆయుర్వేదంలో ఎన్నో సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. ఇందులో యాంటాసిడ్ గుణాలు ఉన్నాయి. రోజుకి కొన్ని తులసి ఆకులు నమిలి మింగితే మంచిది. గ్యాస్ ఉబ్బరం, కడుపులో మంట, అల్సర్లు ఏర్పడకుండా నిరోధించేందుకు సహాయపడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో దోహదపడుతుంది.



# తేనెలో ఇవి కలిపి రాస్తే నల్ల మచ్చలు మాయం అవుతాయ్..!



తేనెలో అందరికీ అందుబాటులో ఉండేదే. దీనిలో ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తేనెలో క్యాల్షియం, ఐరన్, సోడియం, ఫాస్ఫరస్, సల్ఫర్, పొటాషియం, విటమిన్ సి, బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. తేనె ఆరోగ్యాన్ని రక్షించడానికే కాదు.. సౌందర్య సంరక్షణకు సహాయపడుతుంది. తేనెలోని యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. చర్మ సంరక్షణకు మేలు చేస్తాయి. సూర్యరశ్మి, హార్మోన్ల మార్పుల, వృద్ధాప్యం కారణంగా.. చాలా మంది మహిళలు డార్క్ స్పాట్స్‌తో బాధపడుతుంటూ ఉంటారు. తేనె నల్ల మచ్చలను తేలికపరచి.. చర్మం రంగుతో సమం చేయడానికి సహాయపడుతుంది. మీరు నల్ల మచ్చలతో బాధపడుతుంటే.. ఈ ఐదు ఫేస్ మాస్క్ మీకు సహాయపడతాయి.

తేనె, నిమ్మరసం ఫేస్ మాస్క్..
ని మ్మరసం వంటి నేచురల్ స్కిన్ లైట్నర్స్ చర్మంపై డార్క్ స్పాట్స్‌ను తగ్గించడంలో సహాయపడుంది. ఈ ఫేస్ మాస్క్‌ను తయారు చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ ఫ్రెష్ లెమన్ జ్యూస్ మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసిన తర్వాత.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి.

తేనె, పసుపు ఫేస్ మాస్క్..
పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు మంటను తగ్గిస్తాయి, చర్మ సమస్యలను నయం చేస్తాయి. ఈ ఫేస్ మాస్క్ చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెకు చిటికెడు పసుపు పొడి కలిపి మిశ్రమాన్ని తయారు చేయండి. ఆ తర్వాత ముఖానికి అప్లై చేసి.. 10 - 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ముఖంపై నల్లటి మచ్చలు తొలగుతాయి.

తేనె, దాల్చిన చెక్క ఫేస్ మాస్క్..
దాల్చినచెక్కలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. మొటిమలతో బాధపడేవారికి దాల్చిన మంచి మెడిసిన్ అనొచ్చు. అంతేకాకుండా, రక్త ప్రసరణను మెరుగుపరచి.. డార్క్ స్పాట్స్‌ను తగ్గిస్తుంది. ఈ ఫేస్ మాస్క్ తయార చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెలో చిటికెడు దాల్చిన చెక్క పొడి వేసి.. మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. మంచి రిజలట్స్ కోసం వారానికి రెండు సార్లు అప్లై చేయండి.

తేనె, బొప్పాయి ఫేస్ మాస్క్..
బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి, డార్క్ స్పాట్స్ రూపాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. పండిన బొప్పాయి గుజ్జు ఒక టేబుల్ స్పూన్ తీసుకుని, దానిలో తేనె కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేసుకోండి. ఈ మిశ్మాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 - 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. మంచి రిజల్ట్స్ కోసం.. వారానికి ఒక సారి ఈ మాస్క్ అప్లై చేసుకోండి.

తేనె, కలబంద ఫేస్ మాస్క్..
కలబందలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు డార్క్ స్పాట్స్‌తో సంబంధం ఉన్న ఎరుపు, మంటను తగ్గిస్తాయి. దీనిలో చర్మానికి పోషణ ఇచ్చే.. విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఒక టేబుల్ స్పూన్ తేనె, 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జు మిక్స్ చేసి పేస్ట్‌లా చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. డార్క్ స్పాట్స్ మాయం అవుతాయి.

# ఆరుబయట నిద్రపోతే ఎన్ని ప్రయోజనాలో తెలుసా? డోన్ట్ మిస్!

ఆరు బయట నిద్రపోవడం చాలామందికి ఇష్టం. ఎంత మంచి జ్ఞాపకమో అంటూ ఫ్లాష్ బ్యాక్ కి వెళ్లిపోతారు కూడా. అప్పట్లో వే-ంము అని కథలుగా చెప్పే నడివయస్కులు మీకూ తెలిసే ఉంటారు. ఇప్పుడంటే అంతా ఏసి రూములకు అలవాటయ్యారు. కానీ ఇది వరకు వేసవి వచ్చిందంటే అందరూ ఆరుబయటో, డాబామీదో పడుకునేవారు. నీలాకాశం చూస్తూ నిద్రపోయే అదృష్టం ఈ జెనరేషన్ జనాలకు లేదు మరి. అప్పుడు ఉక్కపోత భరించలేక ఆరుబయట పడుకునే వారు. కానీ అదే ఆరోగ్యానికి మంచిదని కొత్తగా అధ్యయనాలు జరిపి రుజువులు చూపుతున్నారు శాస్త్రవేత్తలు.

ఏ సంఘటన బాధించి డిప్రెషన్ వచ్చేసినా కాసేపలా బయట పడుకుని ఆకాశం వంక చూడమని చెబుతున్నారు మానసిక నిపుణులు. అలా ఆరుబయట గడపడం మనసుకు ఉల్లాసం, శరీరానికి ఆరోగ్యం ఇస్తుందట. ఈ అపార్టుమెంటుల్లో ఆరు బయటకెక్కడికి వెళ్లేదీ అనకండి. సరదాగా అప్పుడప్పుడు కాంపింగులకైనా వెళ్లాలని సలహా ఇస్తున్నారు ఎక్స్ పర్ట్స్.

ఆరుబయట నిద్రపోతే సర్కాడియన్ రిథమ్ సమయం రెండు గంటలు వెనక్కి వెళ్లిందని ఈ మధ్యే జరిపిన ఒక అధ్యయనం ద్వారా నిరూపితమైందట. అంటే మీరు రెండు గంటల ముందుగానే నిద్ర లేచేస్తారన్న మాట. సర్కాడియన్ రీసెట్ అనేది శరీరం అలవాటు పడిన నిద్రా చక్రాన్ని మార్చడమని అర్థం. ఈ సర్కాడియన్ రిథమ్ మీద కాంతి, ఉష్ణోగ్రత వంటి రకరకాల కారణాలు ప్రభావం చూపుతాయి.

ప్రస్తుతం మన చుట్టూ పరిసరాల్లో అంతులేనంత ఆర్టిఫిషియల్ లైట్ ఉంది. ఆరుబయట సమయం గడపడం అంటే ఈ ఆర్టిఫిషియల్ లైట్ కి దూరంగా ఉండడం అని అర్థం. ఇంట్లో బెడ్ రూమ్ లో ఒక్కరే పడుకుంటారు. లేదా ఇద్దరుంటారు. అందులో ఒకరు నిద్ర పోవడమో లేక ఎవరి ఫోన్లు వారు చూస్తుండటమో చేస్తుంటారు. ఇలా కాకుండా ఆరుబయట బృందంగా అప్పుడప్పుడు పడుకుంటే కబుర్లలో సమయం గడుస్తుంది. తెలియకుండానే కన్నుమలిగి ప్రయత్నం లేకుండానే నిద్ర పట్టేస్తుంది. ఇది మనస్సు, శరీరం రెండూ రెజువనేట్ అయ్యేందుకు ఒక మంచి అవకాశమని అద్యయనాలు చెబుతున్నాయి.

ఒత్తిడి లేని జీవితాలు ఈ రోజుల్లో అంత సులభం కాదు. రోజులో దాదాపుగా 8,10 గంటల పాటు తీవ్రమైన ఒత్తిడిలోనే సగం జనాభా బతికేస్తున్నారు. ఇది నాడీవ్యవస్థ మీద, మెదడు పనితీరు మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోంది. అనుక్షణం ఏదో ఒక యంత్ర శబ్దంలోనే సమయం గడుపుతున్నాం మనం. అలాకాకుండా ప్రకృతిలోని సహజమైన శబ్దాల నడుమ, బహిరంగ ప్రదేశాల్లో గడిపినపుడు మన శరీరంలో కార్టిసాల్ స్థాయి గణనీయంగా తగ్గడాన్ని గమనించారట. జర్నల్ ఎన్విరాన్మెంట్ అండ్ బిహేవియర్ లో చెట్లను చూస్తే ఒత్తిడి తగ్గడాన్ని గుర్తించినట్లు ఒక అధ్యయన ఫలితాలుగా ప్రచురించారు.

అర్థరాత్రి వీచే చల్లని గాలిని ఏ ఏసి గాలితోనూ పోల్చలేము. ఇలా ఆరుబయట గడిపే సమయం చాలా మంచిదని మానసిక, శారీరక ఆరోగ్యాన్ని అందిస్తుందని పరిశోధనలు పునరుద్ఘాటిస-్తున్నాయి. అందుకే వేసవిలో ఒక వారం పాటు అలా ఊరెళ్లి ఆరుబయట పడుకోవడం బెటర్. లేదంటే క్యాంపింగ్ చేసుకోవచ్చు కూడాను.



# దేవర ఓటిటి రిలీజ్ తర్వాత జాన్వీపై ట్రోల్స్.. ఆ విషయంలో ఆడుకుంటున్న నెటిజన్స్





ఈ ఏడాదిలో తెలుగు సినిమా ఇచ్చిన భారీ హిట్ చిత్రాల్లో రికార్డు గ్రాస్ కలెక్ట్ చేసిన సినిమాలు రెండు ఉన్నాయి. మరి వాటిలో పాన్ ఇండియా హీరో ప్రభాస్ నటించిన అవైటెడ్ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఒకటి కాగా మరొకటి మాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా నటించిన సెన్సేషనల్ ప్రాజెక్ట్ "దేవర" అని చెప్పాలి. కాగా కల్కి సినిమా ఏకంగా 1100 కోట్లకి పైగా వసూళ్లు అందుకొని ప్రభాస్ కెరీర్ లో రెండో బిగ్గెస్ట్ గ్రాసర్ గా నిలిస్తే..

ఇపుడు దేవర 500 కోట్లకి పైగా గ్రాస్ అందుకొని తన కెరీర్ లో హైయెస్ట్ గ్రాసర్ గా నిలిచి అదరగొట్టింది. కాగా సినిమా వసూళ్ల పరంగా చాలా మందికి కంప్లైంట్స్ ఉండొచ్చు కానీ మేకర్స్ ఫైనల్ గా ఇచ్చిన పోస్టర్ తో అయితే దేవర 500 కోట్ల గ్రాస్ క్లబ్ లో జాయిన్ అయ్యింది. మరి థియేటర్స్ లో రన్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమా రీసెంట్ గానే ఓటిటి ఎంట్రీ కూడా ఇచ్చిన సంగతి తెలిసిందే.

పాపులర్ స్ట్రీమింగ్ యాప్ నెట్ ఫ్లిక్స్ లో దేవర పాన్ సౌత్ భాషల్లో అందుబాటులోకి వచ్చేసింది. అయితే ఈ సినిమా తోనే బాలీవుడ్ హాట్ అందాల భామ జాన్వీ కపూర్ తెలుగులో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తన తల్లి అలనాటి అందాల నటి శ్రీదేవి సీనియర్ ఎన్టీఆర్ సరసన నటిస్తే ఆమె వారసురాలు ఇపుడు మనవడు జూనియర్ ఎన్టీఆర్ తో నటించడం అనేది ఇంట్రెస్టింగ్ గా మారింది.

కాగా ఈ సినిమాతో జాన్వీ టాలీవుడ్ మంచి డెబ్యూ అందుకోగా బిగ్ స్క్రీన్స్ పై కూడా జాన్వీ హీటెక్కించింది. ఇలా అప్పుడు ఒక రెస్పాన్స్ ని ఈమె అందుకుంటే ఇపుడు సినిమా ఓటిటిలో వచ్చాక మాత్రం ట్రోల్స్ కి గురవుతుంది అని చెప్పాలి. ఈ సినిమా రిలీజ్ కి ముందు దర్శకుడు కొరటాల శివ జాన్వీ కపూర్ దేవర సినిమా కోసం చాలా డేడికేట్ గా పని చేసింది అని సినిమాలో ఒక సీన్ ని రెండు పేజీల డైలాగ్ ని అవలీలగా చెప్పేసింది అంటూ ఆమెని ఆకాశానికి ఎత్తేసారు.

అయితే ఇపుడు ఆ సీన్ ఎక్కడ ఉంది అంటూ నెటిజన్స్ ఓటిటిలో సినిమా చూసాక ట్రోల్స్ చేస్తున్నారు. సినిమా మొత్తంలో జాన్వీకి కొన్ని డైలాగ్స్ మాత్రమే ఇచ్చారు అని నాకు తెలుసు, విషయం ఉంది లేదు వీటికే సరిపెట్టేసారు అని అలాగే ఆమెని కేవలం గ్లామర్ రోల్ కోసం తీసుకున్నారు తప్పితే సినిమాలో జాన్వీకి స్కోపే లేదు ట్రోల్స్ వినిపిస్తున్నాయి. మరి ఇపుడు బిగ్ స్క్రీన్స్ లో ఏమో కానీ ఇపుడు ఓటిటిలో వచ్చాక మాత్రం జాన్వీ పట్ల తెలుగు ఆడియెన్స్ ఈ రకం కామెంట్స్ వినిపిస్తున్నాయి. మరి ఈమెపై ప్లాన్ చేసిన ఆ రెండు పేజీల డైలాగ్ పార్ట్ 2 లో గాని ఉంటుందో ఏమో చూడాలి మరి.




# మెగాస్టార్ అంటే పిచ్చి ప్రేమ.. చిరు తాగిన టీ కప్‌ని షోకేస్‌లో పెట్టి, ఈ కమెడియన్ రూటే సెపరేట్!





దివంగత నేరేళ్ల వేణుమాధవ్ స్ఫూర్తితో ఎంతోమంది మిమిక్రీ కళాకారులు తెలుగునాట సత్తా చాటారు. వారిలో శివారెడ్డి ఒకరు. ఈ తరంలో మిమిక్రీ అనగానే వెంటనే గుర్తొచ్చే పేరు శివారెడ్డి. ఎన్నో సినిమాల్లో, వేదికలపై ఎందరో ప్రముఖుల గొంతును మిమిక్రీ చేసి నవ్వులు పూయించి మిమిక్రీనే ఇంటిపేరుగా మార్చుకున్నారు. దాదాపు మూడున్నర దశాబ్దాలుగా పాటలతో, కామెడీతో , మిమిక్రీతో , డ్యాన్సులతో ప్రేక్షకులను అలరిస్తున్నారు శివారెడ్డి. కొన్ని సినిమాల్లోనూ నటించి నటుడిగానూ సత్తా చాటారు.

తెలంగాణలోని రామగుండం పట్టణానికి చెందిన శివారెడ్డి దాదాపు 100 సినిమాలలో నటించడంతో పాటు దాదాపు 6 వేల స్టేజ్ షోలు ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశంలోని పలు నగరాలు, విదేశాల్లోనూ శివారెడ్డి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. పలు టీవీ ఛానెల్స్‌లో యాంకర్‌గానూ పనిచేసిన శివారెడ్డి తర్వాత ఎందుకో వెనుకబడ్డారు. మీడియాకు దూరంగా ప్రశాంతంగా జీవిస్తున్నారు. అయితే ఇటీవలి కాలంలో వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ తన వ్యక్తిగత, సినిమా, మిమిక్రీకి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు.

మెగాస్టార్ చిరంజీవి అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయనను ఇన్స్‌పిరేషన్‌గా తీసుకునే తాను మిమిక్రీ, సినిమాలలోకి ఎంట్రీ ఇచ్చినట్లు ఎన్నో వేదికలపై చెప్పారు శివారెడ్డి. ఈ నేపథ్యంలో ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మరోసారి చిరంజీవిపై తన అభిమానాన్ని చాటుకున్నారు. మెగాస్టార్‌ను శివారెడ్డి ఎంత ప్రాణంగా ప్రేమిస్తారో ఈ వీడియో చూస్తే తెలుస్తోంది. సదరు ఛానెల్ ప్రతినిధికి తన ఇంట్లో తాను గెలుచుకున్న అవార్డులు, ట్రోఫీలను చూపించారు శివాజీ. ఈ క్రమంలో షోకేస్‌లో కనిపించిన కప్పు అందులో పెట్టిన స్టార్ వెరైటీగా అనిపించి సదరు మీడియా ప్రతినిధి ఇదేంటని అడుగుతాడు.

ఇది మెగాస్టార్ చిరంజీవి తాగిన టీ కప్పు అని.. ఆయన సగం టీ తాగిన తర్వాత ఆ కప్పు అడిగి నేను తాగానని, తర్వాత కప్పుని అడిగి ఇంటికి తెచ్చుకుని షోకేస్‌లో పెట్టుకున్నానని శివారెడ్డి తెలిపారు. దాదాపు 20 ఏళ్ల నుంచి ఈ కప్పును భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నానని చెప్పగా.. లక్షలు ఇచ్చినా ఎవరికీ ఈ కప్పును ఇవ్వనని తేల్చిచెప్పారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. చిరంజీవిపై శివారెడ్డి ప్రేమను చూసి మెగా ఫ్యాన్స్ ముచ్చటపడుతున్నారు.

# ఫ్యాన్స్ కి పవన్ అన్యాయం..డిప్యూటీ సీఎం వదిలేసిన కల్ట్ సినిమా ఏంటో తెలుసా?



తెలుగు సినిమా దగ్గర ఉన్నటువంటి టాప్ మోస్ట్ స్టార్ హీరోస్ లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా ఒకరని తెలిసిందే. కాగా పవన్ సినిమా సహా రాజకీయ ప్రయాణం ఒక యుద్ధం లానే నడిచాయి అని తెలిసిందే. సినీ పరిశ్రమలోకి మెగా బ్రాండ్ తోనే వచ్చినప్పటికీ దాని కంటే ముందు పవన్ పడ్డ కష్టం సవాళ్లు ఏంటి అనేవి చాలా తక్కువమందికే తెలుసు.

అలా సినిమాల్లోకి వచ్చిన తర్వాత ఏ హీరోకి లేని విధంగా వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ పవన్ ని వరించాయి. కానీ ఇండస్ట్రీ హిట్ ఖుషి తర్వాత పవన్ కి గడ్డు కాలం స్టార్ట్ అయ్యింది. అక్కడ నుంచి జల్సా వరకు చేసిన అన్ని సినిమాలు విఫలం అయ్యాయి. కానీ తన క్రేజ్ మాత్రం తెలుగు రాష్ట్రాల్లో చెక్కు చెదరలేదు.

అయితే మన తెలుగు సినిమా దగ్గర పవన్ వదులుకున్న సినిమాల కోసం ఒక సెపరేట్ ఇంట్రెస్టింగ్ డిబేట్ కూడా పెట్టొచ్చు. పవన్ ఇన్నేళ్ల కెరీర్ లో తాను వదులుకున్న అన్ని సినిమాలు గాని చేసి ఉంటే అవి లేకుండానే ఈ రేంజ్ క్రేజ్ ఉంది ఒకవేళ అవి కూడా చేసి ఉంటే పవన్ క్రేజ్ ఇంకెలా ఉండేదో ఊహలకి కూడ అందదు అని చెప్పడంలో అతి లేదు.

కాగా ఇపుడు వరకు పవన్ వదిలేసిన సినిమాల్లో అతడు, పోకిరి, అమ్మ నాన్న తమిళ అమ్మాయి, ఇడియట్, ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, ఇంకా చాలా పెద్ద లిస్టే ఉంది. కానీ వీటి అన్నిటికీ మించిన షాక్ ఇపుడు పవన్ ఫ్యాన్స్ కి తగిలింది. పవన్ కోసం రెడీ చేసిన కథల్లో చాలా వరకు మహేష్, రవితేజ లకే వెళ్లాయి. కాగా ఇపుడు చెప్పబోయే సినిమా కూడా రవితేజ దగ్గరకి వెళ్ళిందే అట..

కాగా ఆ సినిమా ఏదో కూడా కాదు రవితేజ కెరీర్ లో కల్ట్ హిట్ 'కిక్' సినిమానే అట. అప్పుడు పవన్ జల్సా సినిమా తర్వాత దర్శకుడు సురేందర్ రెడ్డి కిక్ సినిమా పవన్ కోసమే ముందు అనుకున్నాడట కానీ అది పవన్ చేయలేదు. దీనితో ఆ కథ రవితేజ దగ్గరకి వెళ్ళింది. సీన్ కట్ చేస్తే ఈ సినిమా భారీ హిట్ అయ్యింది. అప్పట్లో అయితే రవితేజ సహా టాలీవుడ్ లో కూడా హైయెస్ట్ గ్రాసర్ గా కూడా నిలిచింది.

మరి ఇప్పటికీ ఈ సినిమాకి తెలుగు ఆడియెన్స్ లో ఒక సుస్థిర స్థానం ఉంది. అలాంటి సినిమాని కూడా పవన్ వదులుకోవడంతో ఇపుడు పవన్ ఫ్యాన్స్ కి తమ అభిమాన హీరో విషయంలో ఏం మాట్లాడాలో కూడా అర్థం కావట్లేదు. కాగా ఈ విషయాన్ని ప్రముఖ నిర్మాత రామ్ తళ్లూరి వెల్లడించారు. దీనితో పవన్ వదులుకున్న ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో ఇదొకటిగా కొత్తగా లిస్ట్ లో జాయిన్ అయ్యింది. మరి ఈ సినిమాలు అన్నీ పవన్ చేసుకుని ఉంటే తన రేంజ్ ఇంకో లెవెల్లో ఉండేది. కానీ అవి వదిలేసి పవన్ రీమేక్ సినిమాలు ప్రిఫర్ చేసుకోవడం గమనార్హం.

# సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ రివ్యూ

హనీ (సమంత రుత్ ప్రభు) సినీ నటిగా చెలామణి అవుతూ ఓ ప్రాజెక్ట్ కోసం సీక్రెట్ ఏజెంట్‌గా పని చేస్తుంటుంది. ఆమెకు నాడియా అనే కూతురు కూడా ఉంటుంది. అలాగే రాహీ గంభీర్ (వరుణ్ ధావన్) స్టంట్ మాస్టర్‌గా పనిచేస్తూ బన్నీగా సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. విశ్వ అనే కోడ్ పేరుతో పని చేసే జగన్ (కేకే మీనన్) కోసం వీరద్దరూ పనిచేస్తుంటాడు. డేవిడ్ వద్ద ఉన్న ఓ డిస్క్‌ను దొంగిలించేందుకు రెడీ అవుతారు.


సీక్రెట్ ఏజెంట్ హనీ పేరుతో సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేసే సమయంలో ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నది? డేవిడ్ వద్ద ఉన్న సమాచారం, దాని వెనుక ఉన్న సీక్రెట్ ఏమిటి? రాహీ గంభీర్‌తో ప్రేమాయణం ఎలా సాగింది? కూతురు నాడియా సినిమా థియేటర్‌లో ఎందుకు ఉంది? సీక్రెట్ ఏజెంట్స్‌గా హనీ, బన్నీ చేపట్టిన ప్రాజెక్ట్ ఏమిటి? విశ్వ కోడ్‌తో జగన్ చేపట్టిన ప్రాజెక్ట్ ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ వెబ్ సిరీస్ కథ.

డేవిడ్ కళ్లు గప్పి ఆయన వద్ద ఉన్న డిస్క్‌ను సొంతం చేసుకోవాలనే ప్లాన్‌తో హనీ ఏజెంట్‌గా పంపడం అనే పాయింట్‌తో కథలోకి తీసుకెళ్లిన తీరు బాగానే ఉంది. కానీ పాయింట్ చుట్టూ రాసుకొన్న యాక్షన్ ఎపిసోడ్ ఎఫెక్టివ్‌గా కనిపించదు. హనీ చేసిన ప్రయత్నంలో జరిగిన యాక్సిడెంట్‌తో కథ ఫ్లాష్ బ్యాక్‌లోకి వెళుంది. అప్పటికే ఏజెంట్‌గా పనిచేసే బన్నీతో పరిచయం, ప్రేమ యూత్‌ను ఆకట్టుకొనేలా ఉన్నాయి. ఆ తర్వాత సినీ నటిగా అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న హనీ ఎందుకు సీక్రెట్ ఏజెంట్‌గా మారిందనేది కన్విన్సింగ్‌గా ఉంది.

నటీనటుల విషయానికి వస్తే.. సీక్రెట్ ఏజెంట్‌గాను, లవర్‌గా, తల్లిగా సమంత మూడు వేరియేషన్స్ ఉన్న పాత్రలో నటించి మెప్పించారు. యాక్షన్ సీన్లలో కష్టపడిన విధానం, అలాగే వరుణ్ ధావన్‌తో కలిసి పండించిన రొమాన్స్ హైలెట్‌గా చెప్పుకోవచ్చు. వరుణ్, సమంత మధ్య లిప్ లాక్ యూత్‌కు పండుగ లాంటి విషయంగా మారింది. నాడియా పాత్ర కథలో భావోద్వేగాలను పండించేందుకు ఉపయోగపడింది. చిన్నారి అద్భుతంగా నటించింది. వరుణ్ ధావన్ ఇంతకు ముందెన్నడూ లేని విధంగా యాక్షన్, ఎమోషన్స్‌తో కూడిన క్యారెక్టర్‌లో ఒదిగిపోయాడు. మిగితా క్యారెక్టర్లు కథలో భాగమై నడిచాయి.
ఫుడ్ లేదా శృంగారంలో ఏది కావాలంటే? రోజూ అదే కావాలి అంటూ సమంత షాకింగ్ కామెంట్స్"ఫుడ్ లేదా శృంగారంలో ఏది కావాలంటే? రోజూ అదే కావాలి అంటూ సమంత షాకింగ్ కామెంట్స్"

సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే.. అమన్ పంత్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. జోహన్ హెర్లీన్ సినిమాటోగ్రఫి ఈ మూవీకి స్పెషల్ ఎట్రాక్షన్. ఫైట్స్, ఛేజింగ్ సీన్లను క్యాప్చర్ చేసిన తీరు యాక్షన్ లవర్స్‌ను ఆకట్టుకొనేలా ఉంది. రూసో, రాజ్ డీకే అనుసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి. ప్రియాంక చోప్రా





సిటాడెల్ కథను ఇండియన్ నేటివిటికి మార్చిన విధానం కొత్తగా ఉందని చెప్పుకోవచ్చు.

సమంత యాక్టింగ్, చైల్డ్ సెంటిమెంట్, యాక్షన్ తదితర అంశాల ఆధారంగా రూపొందిన వెబ్ సిరీస్ సిటాడెల్ హనీ బన్నీ. సీక్రెట్ ఏజెంట్ కథాంశం చుట్టు అల్లుకొన్న లవ్, ఎమోషన్స్ కొత్తగా లేకపోయినప్పటికీ.. ఫర్వాలేదనిపిస్తాయి. నాడియా క్యారెక్టర్ ఈ సినిమాకు బలంగా ఉంటుంది. ఈ వారం ఓటీటీలో యాక్షన్ లవర్స్‌కు చక్కటి ఎంటర్‌టైనర్‌గా నిలిచే సిరీస్‌గా ఉంటుంది.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com